ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

నిజామాబాద్ fb.com/vaartha


Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

29-10-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 271 పేజీలు: 8+4 వెల: 6.50

భారతీయ అమెరికన్ల మద్దతు కమలా హ్యారిస్‌కే
5లో

వచ్చే యేడాది నుంచి వీసా లేకుండా రష్యా పర్యటన

# గ్రామీణ రోడ్లకు మహర్దశ



**నాలుగేళ్లలో 17,300 కి.మీ. రోడ్ల అభివృద్ధి**

**రూ. 12 వేల కోట్లతో నిర్మాణం**

**ప్రతి గ్రామానికి బిటి రోడ్లు ఉండేలా చర్యలు: సిఎం రేవంత్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు28:** రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టనుందని, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో ఉన్న రోడ్లన్నింటినీ అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వచ్చే నాలుగేండ్లలో రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలు కవరయ్యేలా రోడ్లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది. ఏడాదికి నాలుగు, ఐదు వేల కిలోమీటర్ల చొప్పున మొత్తం 17,300 కిలోమీటర్ల రోడ్లను వార్షిక ప్రణాళికకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం ముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.
రాబోయే నాలుగేళ్లలో ఈ రోడ్ల నిర్మాణం, పునరుద్ధరణ పనులకు రూ.12వేల కోట్ల అంచనా వ్యయం అవుతుందని పంచాయతీరాజ్ ఇటీవలే ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో మొత్తం 68, 539.27 కిలోమీటర్ల రోడ్ నెట్‌వర్క్ ఉండగా, ఇందులో 26,146.83 కి.మీ బిటి రోడ్లు, 7,752.10 కి.మీ డబ్ల్యుబిఎం రహదారులు, 4,146 కి.మీ.సిసి రహదారులు... మిగతా 30,493.72 కి.మీ. మట్టిరోడ్లు ఉన్నాయి. ఇప్పుడున్న పంచాయతీరాజర్ రోడ్లు కేవలం 10 మెట్రిక్ టన్నుల వాహన సామర్థ్యంతో నిర్వహిస్తున్నారు. కానీ కొంతకాలంగా 25 నుంచి 30 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న వాహనాల రద్దీ పెరిగిందీ, దీంతో పంచాయతీరాజ్ రోడ్లు తొందరగా దెబ్బ తింటున్నాయి. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా రోడ్లను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సిఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. కొన్నేండ్లుగా ప్రభుత్వం పంచాయతీ రాజ్ రోడ్ల నిర్వహణకు పునరుద్ధరణకు తగినన్ని నిధులను కేటాయించలేదు. మరోవైపు నిరంతరం కురిసిన భారీ వర్షాలతో చాలా చోట్ల గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే పిఆర్ రోడ్లు డెబ్బతిన్నాయి. ప్రధానంగా ఈ ఏడాది జూలైనుంచి సెప్టెంబర్ మధ్య పలు జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలతో రోడ్లన్నీ కొట్టుకుపోయాయి. ఇటీవల వరదల అనంతరం అంచనావేసిన నష్టాలు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా ముందుగా 17,300 కి.మీ. రోడ్లను పునరుద్ధరించేందుకు తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సిఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ప్రతి గ్రామ పంచాయతీ నుంచి మండల కేంద్రానికి బిటి రోడ్డు నిర్మించాలని లక్ష్యంగా ఎంచుకున్నట్లు తెలిపారు. మట్టి రోడ్లు,మెటల్ రోడ్లు లేకుండా గ్రామాలకు రోడ్డు కనెక్టివిటీపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ఇప్పుడున్న రోడ్ల సామర్థ్యాన్ని 10 మెట్రిక్ టన్నుల నుంచి 20 మెట్రిక్ టన్నులకు పెంచనున్నామన్నారు. 2024-25లో 5000 కిలోమీటర్లు, వచ్చే ఏడాది 2025-26లో 4వేల కిలోమీటర్లు,2026-27లో 5వేల కిలోమీటర్లు, 2027-28లో 3300 కిలోమీటర్ల రోడ్లను,మొత్తం 17,300 కిలోమీటర్ల రోడ్లను అభివృద్ధి చేసేలా ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ రోడ్ల పనులను పిపిపి మోడల్లో చేపట్టాలని, పది సంవత్సా రాల పాటు ఈ రోడ్ల నిర్వహణనను కూడా అదే సంస్థకు అప్పగించాలనే యోచన చేస్తున్నట్లు తెలిపారు.



సోమవారం ఎఎన్‌ఆర్ జాతీయ అవార్డును చిరంజీవికి బహూకరిస్తున్న అమితాబ్ బచ్చన్. చిత్రంలో నాగార్జున, సుబ్బిరామిరెడ్డి ఉన్నారు

## చిరంజీవికి ఎఎన్నార్ జాతీయ అవార్డు

**ముఖ్యఅతిథిగా హాజరై అందజేసిన బాలీవుడ్‌నటుడు అమితాబ్ బచ్చన్**

**రచ్చగెలిచి,ఇప్పటికి ఇంటగెలిచా..: చిరంజీవి**

**హైదరాబాద్, అక్టోబరు 28,ప్రభాతవార్త:** అక్కినేని నాగేశ్వర్‌రావు (ఏఎన్నాఆర్) జాతీయ అవార్డు వేడుకలు హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. సోమవారం అన్నపూర్ణ స్టూడియోలో జరిగిన ఈవేడుకలకు ముఖ్య అతిధిగా బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ హాజరై చిరంజీవికి పురస్కారం అందజేశారు. >>2



సోమవారం వడోదరలోని టాటా క్యాంపస్‌లో తయారయ్యే యుద్ధ విమానాల నమూనాలను పరిశీలిస్తున్న ప్రధాని నమోడీ, చిత్రంలో స్పెయిన్ ప్రధాని పెడ్రో శాన్‌చెజ్ ఉన్నారు.

## రెండేళ్లలో 'సి-295' యుద్ధ విమానాలు రెడీ

**వడోదరలో తయారీని ప్రారంభించిన ప్రధాని మోడీ**

**టాటా ఉంటే ఆయన సమక్షంలో జరిగేదన్న ప్రధాని**

**వడోదర, అక్టోబరు 28:** గుజరాత్‌లో సి295 యుద్ధవిమానం, రవాణా విమానాన్ని తయారుచేసే కేంద్రానికి ప్రధానిమోడీ, స్పెయిన్‌ప్రధాని పెట్రో సాంచెజ్‌తోకలిసి ప్రారంభించారు.గుజరాత్‌లోని వడోదరలో ఏర్పాటుచేసిన ఈకేంద్రం టాటాల భాగస్వామ్యంతో ఎయిర్‌బస్ సంస్థ ఏర్పాటుచేసింది. ఐరోపాకు చెందిన ఈ సంస్థ బయటిదేశాల్లో ఇటువంటి ఎయిర్‌క్రాఫ్ట్‌లను తయారుచేయడం ఇదే తొలిసారి. స్పెయిన్‌లో తయారైన ఈ రకానికి చెందిన కొన్ని విమానాలు గత ఏడాదినుంచే భారత్‌కు రావడం మొదలయింది. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ఈప్లాంట్ మేకిన్ ఇండియా,మేక్‌ఫర్‌ది వరల్డ్ మిషన్‌ను బలోపేతం చేస్తుందని అన్నారు. భారత్ స్పెయిన్ భాగస్వామ్యాన్ని పెడ్రో సాంచెజ్‌తో కలిసి సరికొత్తమార్గంలో తీసుకెళుతున్నామని వెల్లడించారు. ఇటీవల భారత్ ముద్దుబిడ్డ రతన్ టాటాను కోల్పోయింది. ఆయన జీవించి ఉంటే నేడు ఇక్కడ మన మధ్య ఉండేవారని, ఎక్కడ ఉన్నా ఆయన దీన్నిచూసి సంతోషిస్తారని మోడీ నివాళిఅర్పించారు. స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ మాట్లాడుతూ ఎయిర్‌బస్ టాటాల భాగస్వామ్యం భారత >>2

## కరెంటు 'భారం' లేనట్లే..

**డిస్కంల ప్రతిపాదనలు తిరస్కరించిన ఇఆర్‌సి**

**గృహ వినియోగదారుల 'కనీస ఛార్జీల' తొలగింపు**



**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త :** తెలంగాణలోని విద్యుత్ సమాన్య వినియోగదారులకు పెద్ద ఊరట లభించింది. రాష్ట్రంలో విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలను తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ (టిజిఇఆర్సీ) తిరస్కరించింది. గృహ విద్యుత్ వినియోగదారులకు కనీస చార్జీలు (మినమమ్ ఛార్జెస్) తొలగించింది. అంతేకాకుండా గృహలకు వినియోగించే విద్యుత్‌కు సంబంధించిన వినియోగదారులకు 800 యూనిట్లు దాటితే ఫిక్స్‌డ్ చార్జీలను 10 నుండి 50 రూపాయల పెంచాలని తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదించాయి. వీటిపై సుదీర్ఘ చర్చల అనంతరం పంపిణీ సంస్థల ప్రతిపాదనలను ఆమోదించకూడదని కమిషన్ నిర్ణయించింది. విద్యుత్ పంపిణీ సంస్థల 8 పిటీషన్లపై కమిషన్ తన అభిప్రాయాన్ని వెల్లడించింది. ఈ విషయాన్ని తెలంగాణ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ శ్రీరంగారావు సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రకటించారు. 'అన్ని పిటీషన్లను ఎలాంటి లాప్స్ లేకుండా వెల్లడించాలని నిర్ణయించింది. 40 రోజుల తక్కువ సమయంలో డిస్కంల ప్రతిపాదనలపై నిర్ణయం వెలువరిస్తున్నాం. విద్యుత్ సంస్థల ఆర్థిక స్థితిగతులు, వినియోగదారులు, ప్రభుత్వ సబ్సిడీని దృష్టిలో పెట్టుకుని కమిషన్ నిర్ణయం తీసుకుంటుంది. విద్యుత్ ఛార్జీలు ఏ కేటగిరీలోను కూడా పెంచడం లేదు.
ప్రస్తుతం వసూలు చేస్తున్న స్థిర ఛార్జీలు 10 రూపాయలను పెంచడాన్ని ఆమోదించకుండా యదాతథంగా ఉంటాయి. పౌల్ట్రీ, గోట్ ఫామ్‌ల విద్యుత్ చార్జీల పెంపును కమిషన్ ఆమోదించ లేదు.. హెచ్‌టి కేటగిరీలో ప్రతిపానలను సైతం తిరస్కరించాం. 132 కెవీ, 133 కెవీ, 11 కెవీ విద్యుత్‌కు గతంలో వసూలు చేస్తున్న మాదిరిగానే చార్జీలు ఉంటాయి. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు కమిషన్ ఆమోదించింది. టైమ్ ఆఫ్ డేలో పీక్ అవర్స్‌లో ఎలాంటి మార్పూ లేదు. రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటలకు నాన్ పీక్ సమయంలో 1 రూపాయి నుండి 1.50 రూపాయల వరకూ రాయితీని పెంచాం.. చేనేత కార్మికులకు విద్యుత్ వినియోగానికిసంబంధించి హార్స్‌పవర్‌ను పెంచాం. హెచ్‌పి10నుండి హెచ్‌పి 25కు పెంచాం. గ్రిడ్ సపోర్ట్ చార్జీలు కమిషన్ ఆమోదించింది. ఆర్‌ఎస్పీ ఇవి కేవలం 5 నెలల వరకే ఉంటాయి. 11,,499.52 కోట్ల రూపాయలను ప్రభుత్వం సబ్సిడీగా విద్యుత్ పంపిణీ సంస్థలకు ఇచ్చింది. 1,800 కోట్ల రూపాయలతో ప్రపోజల్స్ ఇచ్చారు. విద్యుత్ పంపిణీ సంస్థలు 57,728.90 కోట్ల రూపాయలకు పిటీషన్ వేస్తే విద్యుత్ నియంత్రణ కమిషన్ అందులో 54,183.28 కోట్ల రూపాయలకు ఆమోదించింది' అని ఈఆర్సీ కమిషన్ చైర్మన్ శ్రీ రంగరావు తెలిపారు.

**కానిస్టేబుల్స్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు** 2లో



## బడాబాబుల సంపాదనతో పిల్లల హంగామా

**జన్వాడ ఫాంహౌస్ కేసులో హైకోర్టు కీలక వ్యాఖ్యలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు28:** జన్వాడ ఫామ్‌హౌస్ కేసులో తనను అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలంటూ కెటిఆర్ బావమరిది రాజ్ పాకాల దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటీషన్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్,బంజారాహిల్స్ లో దాదాపు 55 నుంచి 60 పబ్బులు ఉన్నాయి. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12,జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36లో ప్రతి రోజూ ఒక యాక్సిడెంట్ జరుగుతుంది. పబ్‌ల బయట డ్రైవ్‌లు పెట్టీ ప్రమాదాలు నివారించాలి.
బడాబాబులు సంపాదిస్తుంటే వారి పిల్లలు పబ్‌లలో హంగామా చేస్తూ ర్యాష్ డ్రైవింగ్‌కు పాల్పడుతున్నారు' అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పబ్‌లకు సైతం కొన్ని నిబంధనలు విధించాలని ఈ మేరకు అడిషనల్ అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్‌కు ఆయన >>2

## ఆ 'పాపం' కెసిఆర్‌దే!

**కాళేశ్వరం డిపిఆర్‌ను ఆమోదించింది ఆయనే**

**జస్టిస్ ఘోష్‌కు కీలక డాక్యుమెంట్లు ఇచ్చిన మాజీ ఇఎన్‌సి**


**హైదరాబాద్, అక్టోబరు 28,ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజిలకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)ఆనాటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆమోదించారని మూడు బ్యారేజిలకు సంబంధించిన సమావేశాల మినిట్స్, నోట్‌ఫైల్‌లో రాసిన కీలక అంశాలను జస్టిస్ పిసిఘోష్‌కు మాజీ ఇఎన్‌సి నల్లా వెంకటేశ్వర్లు సోమవారం అందించారు. మూడు బ్యారేజిలలో నీరు ఎవరు నింపమని ఆదేశించారని జస్టిస్ ప్రశ్నించగా ఆనాటి ప్రభుత్వాధినేత కెసిఆర్ ఫైనల్‌చేసి నింపుమని ఆదేశించారని ఇఎన్‌సి వెంకటేశ్వర్లు తెలిపారు. మేడిగడ్డ కుంగుబాటు ఆపరేషన్ మెయింటెనెన్స్ సక్రమంగా లేకపోవడంతోనే జరిగిందని తెలిపారు. నల్లవెంకటేశ్వర్లు అన్నారం బ్యారేజికి చెందిన ఆక్సిస్‌చేంజ్ డాక్యుమెంట్లు, జియోటెక్నికల్ ఫౌండేషన్ టెస్టుల వివరాలకుసంబంధించిన తన వద్ద ఉన్నముఖ్యమైన డాక్యుమెంట్లు అందించారు. మేడిగడ్డ బ్యారేజి నిర్మాణంలో తెలంగాణ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించిందని మహారాష్ట్ర రైతులుఆరోపిస్తూ జస్టిస్ పిసి ఘోష్‌కు లేఖను రాశారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ తాజాగా రాసిన లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజి >>2

**తిరుమలేశుని దర్శనానికి**

## మళ్లీ సిఫారసు లేఖలు!

**టిటిడి కొత్త పాలక మండలి ఏర్పడగానే తెలంగాణ ప్రతినిధుల లేఖలు ఆమోదం!**

**అనుమతించకుంటే ఎంతవరకైనా వెళ్తామన్న ప్రజా ప్రతినిధులు**



**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త :** తిరుమల శ్రీవారి దర్శనానికి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖల ఆమోదంపై నెలకొన్న వివాదం త్వరలోనే సమసిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరో రెండు నెలల్లో టిటిడి కొత్త పాలక మండలి ఏర్పడే అవకాశం ఉందనీ, అనంతరం గతంలో మాదిరిగానే ఇక్కడి ప్రజాప్రతినిధుల సిఫారసులతో పరిమిత సంఖ్యలో శ్రీవారి దర్శనంతో పాటు వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత తొలి ఐదు సంవత్సరాల్లో అప్పటి ఏపీ ప్రభుత్వం తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలతో ఆప్రజాప్రతినిధి స్థాయిని బట్టి దర్శనానికి అనుమతించేది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ కార్పొరేషన్ల చైర్మన్లు ఇలా వారి సిఫారసు లేఖలపై స్పెషల్ దర్శనం, సుప్రభాత సేవ, కల్యాణోత్సవం వంటి తిరుమల ఆలయంలో జరిగే ప్రతీ >>2

## భారీగా ఐఎఎస్‌ల బదలీ

**రంగారెడ్డి కలెక్టర్‌గా నారాయణ రెడ్డి, నల్లగొండకు త్రిపాఠి, యాదాద్రి భువనగిరికి హనుమంతరావు నియామకం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు28:** తెలంగాణలో భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా నారాయణరెడ్డి, నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా త్రిపాఠి,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా హనుమంతరావు నియమితులయ్యారు. బదిలీ అయిన ఐఏఎస్‌ల వివరాలు ఇలా ఉన్నాయి.
నారాయణరెడ్డి-రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఐల త్రిపాఠి-నల్లగొండ జిల్లా కలెక్టర్, ఎం.హనుమంతరావు-భువనగిరి జిల్లా కలెక్టర్, డాక్టర్ టి.కె.శ్రీదేవి-మున్సిపల్ శాఖ డైరెక్టర్, మంద మకరందు-సిసిఎల్‌ఏ ప్రాజెక్టు డైరెక్టర్, జెడ్‌కె హనమంతు - పర్యాట శాఖ డైరెక్టర్, దేవాదాయశాఖ డైరెక్టర్‌గా జెడ్.కె.హనుమంతుకు అదనపు బాధ్యతలు, కె.శశాంక-రాష్ట్ర ప్రాధాన్య ప్రాజెక్టుల కమిషనర్, ఎస్.హరీశ్-ఐ అండ్ పిఆర్ ప్రత్యేక కమిషనర్, ఎస్.హరీశ్‌కు విపత్తు నిర్వాహణ శాఖ సంయుక్త కార్యదర్శిగా అదనపు బాధ్యతలు, టి. వినయ్‌కృష్ణారెడ్డి-ఆర్ అండ్ ఆర్ భూసేకరణ కమిషనర్, ఆయేషా మస్రత్ కన్నం-వైద్య ఆరోగ్యశాఖ పంయుక్త కార్యదర్శి, వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్‌గా నిఖిల్ చక్రవర్తి అదనపు బాధ్యతలు, కె.చంద్రశేఖర్‌రెడ్డి-డెయిరీ కార్పొరేషన్ ఎండీ, ఎస్.దిలీప్‌కుమార్-నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్, సోనిబాలదేవి-క్రీడా శాఖ డైరెక్టర్(అదనపు బాధ్యతలు), కొర్రా లక్ష్మీ-రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఎండీ, స్టేట్ >>2

## గంగారెడ్డి కుటుంబ సభ్యులను ఆదుకుంటాం

**హత్య చేసిన వారిని కఠినంగా శిక్షిస్తాం**

**రాష్ట్ర ఐటీ శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ పక్షాన గంగారెడ్డి కుటుంబ సభ్యులను ఆదుకుంటామని హత్య చేసిన నిందితులను చట్టపరంగా శిక్షిస్తామని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. రూరల్ మండలం జాబితాపూర్ మాజీ ఎంపిటిసి మారు గంగారెడ్డి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు సందర్భంగా మాట్లాడుతూ సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త గంగారెడ్డిని హత్య చేయడం చాలా బాధకరమని కాంగ్రెస్‌పార్టీలో మంచి నాయకుడిగా గంగారెడ్డి పేరు తెచ్చుకున్నాడని గ్రామంలో పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు తన వంతు కృషి చేయడంతో పాటు పాఠశాలలో నిర్మిస్తున్న బాత్రూంలకు నీరు పట్టడానికి వెళుతున్న సమయంలో హత్య చేయడం చాలా దురదృష్టకరమన్నారు. హత్య చేసిన దుండుగులను చట్టపరంగా శిక్షిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సీనియర్ నాయకుడు జీవన్‌రెడ్డి ఇలాంటి నాయకుడు పక్కన ఉండే కార్యకర్తను కోల్పోవడం దురదృష్టకరమని ఆయన కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం పక్షాన ఆదుకుంటామని పేర్కొన్నారు.ఆయన వెంట ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,రామగుండం ఎమ్మెల్యే మఖ్ఖాన్ సింగ్,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# ఎప్ సెట్(బైపిసి) కౌన్సెలింగ్‌లో 96.1 శాతం సీట్ల కేటాయింపు

**16,500 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు**

**10,436 సీట్ల కేటాయింపు.. 418 సీట్లు ఖాళీ**

**సీట్లు పొందిన వారు 30లోపు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి**

**సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన**

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్‌లో బైపీసీ గ్రూపుకు సంబంధించిన విద్యార్థుల కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా ఎప్‌సెట్-2024లో (బైపీసీ) విభాగంలో 10,436 మంది విద్యార్థులకి సోమవారం సీట్ల కేటాయింపు చేశారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 30లోపు కాలేజీల్లో ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. నవంబర్ 11, 12 తేదిల్లో జరిగే ఫైనల్ ఫేజ్ నాటికి ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ఎప్‌సెట్ (బైపీసీ) కౌన్సెలింగ్ ప్రక్రియకు సంబంధించి మొదటి విడత సీట్ల కేటాయింపు సోమవారం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సీట్లలో 96.1 శాతం సీట్లను కేటాయించినట్టు సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 82,163 మంది ఎప్ సెట్‌లో క్వాలిఫై కాగా.. వారిలో రాష్ట్ర వ్యాప్తంగా 16,500 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. బీ ఫార్మసీతోపాటు, ఫార్మా డీ, బయోటెక్నాలజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్లను ఎప్‌సెట్(బైపీసీ)-2024 కౌన్సెలింగ్ ద్వారా చేపడుతున్న విషయం తెలిసిందే. మొత్తం 10,854 సీట్లలో మొదటి విడతలో 10,436 సీట్లు కేటాయించారు. మరో 418 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ నెల 19 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. 127 కాలేజీల్లో 8845 బీ ఫార్మసీ సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 8453 సీట్లు కేటాయించారు. మరో 392 సీట్లు ఖాళీగా ఉన్నాయి. 74 కాలేజీల్లో 1648 ఫార్మా డీ సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 1627 సీట్లు కేటాయించారు. రెండు కాలేజీల్లో 58 బయో మెడికల్ ఇంజినీరింగ్ సీట్లు.. ఉండగా 58 సీట్లను కేటాయించారు. 4 కాలేజీల్లో 181 బయో టెక్నాలజీ సీట్లు ఉంటే వాటిలో కూడా 181 సీట్లను కేటాయించారు. 3 కాలేజీల్లో 122 ఫార్మాస్యూటికల్ సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 117 సీట్లను కేటాయించారు. మొత్తంగా రాష్ట్రంలో 10,854 సీట్లు అందుబాటులో ఉంటే వాటిలో 10,436 సీట్లను కేటాయించి 96.1 శాతం సీట్లను మొదటి విడతలోనే కేటాయించారు. రాష్ట్రంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి 16,500 మంది హాజరు కాగా.. వారిలో 16,145 మంది వెబ్ ఆప్షన్లు ఇవ్వగా.. వారిలో 10,436 మందికి సీట్ల కేటాయింపు చేశారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 5,709 మందికి సీట్లు కేటాయించ లేదు. 498 ఈడబ్ల్యూఎస్ కోటాలో సీట్లను కేటాయించారు. 54 కాలేజీల్లో 100 శాతం సీట్లు కేటాయించారు. అందులో 9 యూనివర్సిటీ ఒకటి ప్రభుత్వ, 44 ప్రైవేటు కాలేజీలు ఉన్నాయి. సీటు పొందిన విద్యార్థులు ఫీజు చెల్లించి ఈ నెల 30 లోపుగా ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన ప్రకటనలో తెలిపారు.



## హైదరాబాద్ నుంచి బ్యాంకాక్‌కు థాయ్‌ఎయిర్ ఏసియా విమాన సర్వీసులు

**శంషాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సోమవారం నుంచి థాయ్‌ఎయిర్ ఏషియాతో హైదరాబాద్ నుంచి బ్యాంకాక్‌లోని డాన్ ముయాంగ్ అంతర్జాతీయ విమాశ్రయం (డిఎంకె)కు కొత్త విమాన సేవలను ప్రారంభిస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. మలేషియా ఎయిర్ ఏషియా థాయ్‌లాండ్ యొక్క ఆసియా ఏవియేషన్ సంయుక్త భాగస్వామ్యంతో థాయి ఎయిర్ ఏషియా అనేది థాయ్ బడ్జెట్ విమానయాన సంస్థ ఇది బ్యాంకాక్. థాయ్‌లాండ్‌లోని ఇతర నగరాల నుంచి సరసమైన దేశీయ అంతర్జాతీయ విమానాలను అందిస్తుందని తెలిపారు. బ్యాంకాక్‌లోని డాన్ ముయాంగ్ అంతర్జాతీయ విమానాశ్రయం (డిఎంకె) ఎఫ్‌డి 119కు విమానం హైదరాబాద్ నుంచి 2315 గంటలకు బయలుదేరి మరుసటి రోజు తెల్లవారుజామున స్థానిక కాలయానం ప్రకారం 0430 గంటలకు బ్యాంకాక్ చేసుకుంటుంది. తిరుగు విమానం ఎఫ్డీ118 బ్యాంకాక్ నుంచి స్థానిక కాలమానం ప్రకారం 2050 గంటలకు బయలుదేరి 2255 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ నాన్‌స్టాప్ ఫ్లైట్ సర్వీస్ ప్రతి సోమ బుధ శుక్ర ఆదివారాల్లో బయలు దేరుతుంది. ఆర్‌జిఐఎ నుంచి బ్యాంకాక్‌కు 4 కొత్త వారపు విమానాలను కలుపుతుంది. థాయ్ ఎయిర్ ఏషియాతో బ్యాంకాక్ కు కొత్త విమాన సర్వీసులపై జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు లిమిటెడ్ సీఈవో ప్రదీప్ పాణికర్ హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ కనెక్టివిటీని మెరుగు పరచడంలో వ్యాపారం, విశ్రాంతి ప్రయాణాలను ప్రోత్స హించడంలో, హైదరాబాద్, బ్యాంకాక్ మధ్య సంబంధాలలను బలోపేతం చేయడంలో ఈ మైలురాయి ఆయన హైలైట్ చేశారు.

## ఎఆర్ ఎస్ఐసహా 10 మంది బెటాలియన్ సిబ్బంది డిస్మిస్

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** ఏఆర్ ఎస్ఐ తోపాటు పది మంది బెటాలియన్ సిబ్బందిని ఉద్యోగం నుంచి తొలగిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఏక్ పోలీస్ ఏక్ స్టేట్ విధానం అమలు పరచాలని గత రెండు వారాలుగా బెటాలియన్ పోలీసుల కుటుంబాలు పోరుబాట పట్టారు. క్రమశిక్షణ ఉల్లంఘిస్తూ ఆందోళనకు కుటుంబ సభ్యులను ప్రేరేపించారని 49 టిజిఎస్‌పి పోలీసుల క్రమశిక్షణ చర్యలు తీసుకింది. టిజిపిఎస్‌కు చెందిన 10 మంది పోలీసులను పూర్తిగా ఉద్యోగం నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీచేయడంతో పోలీసు కుటుంబాలలో ఆగ్రహం వ్యక్తం అవుతున్నది.సిరిసిల్ల 17 బెటాలియన్‌కు చెందిన ఎఆర్ ఎస్ఐ సాయిరాం కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, కరుణాకర్‌రెడ్డి, వంశీ,బండెల్ అశోక్,శ్రీనివాస్ ఉద్యోగం నుంచి తొలగించారు. ఇబ్రహింపట్నం 3వ బెటాలియన్ కానిస్టేబుల్ రవికుమార్, కొత్తగూడెం ఆరవ బెటాలియన్ కు చెందిన భూషణ్, అన్నెపర్తి నల్లగొండ 12వ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ,కాసిస్టేబుల్ షఫీలను పూర్తిగా ఉద్యోగం నుంచి తొలగించారు. 39 మందిని సస్పెండ్ చేశారు . మరికొంత మందిపై చర్యలు తీసుకోవడానికి షోకాజు నోటిసులు సిద్ధం చేస్తున్నారు. మరోవైపు వెంటనే తొలగించిన వారిని ఉద్యోగంలోకి తీసుకోవాలని సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ వివిధ బెటాలియన్‌ల పరిధిలో పనిచేస్తున్న కానిస్టేబుల్స్ సచివాలయం ముట్టడికి పిలుపు ఇవ్వడంతో పరిసర ప్రాంతాలలో 163సెక్షన్ విధించారు. సచివాలయం చుట్టు పోలీసులు మోహరించారు. 200 మంది పోలీసులను పార్కింగ్ గ్రౌండ్‌లో సిద్దంగా ఉంచారు. ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో పోలీసులను పెద్ద ఎత్తున మోహరించారు.

# రూ.2.78 కోట్ల గంజాయి, డ్రగ్స్ దగ్ధం

**మూడు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో 79 కేసుల్లో స్వాధీనం**

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త :** ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హైదరాబాద్ డివిజన్‌లోని మూడు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో నమోదైన 79 కేసుల్లో పట్టుబడిన గంజాయి, డ్రగ్స్‌ను సోమవారం దహనం చేశారు. హైదరాబాద్ డ్రగ్స్ డిస్పోజబుల్ కమిటీ చైర్మన్ కేపజి శాస్త్రి ఆదేశాల మేరకు ఏఈఎస్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో దగ్ధం చేసిన గంజాయి, డ్రగ్స్ విలువ రూ.2.78 కోట్ల మేర ఉంటుంది. అమీర్‌పేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన 27 కేసులు, చార్మినార్ స్టేషన్‌లో నమోదైన 13 కేసులు, గొల్కొండ స్టేషన్‌లో 39 కేసులు మొత్తంగా 79 కేసుల్లో పట్టుబడిన గంజాయి, డ్రగ్స్‌ను జీజే మల్టీకావ్ ఇండియాలో దహనం చేశారు.

79 కేసుల్లో పట్టుబడిన 135.8 కేజీల గంజాయిని, 174.8 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్‌ను 1939.5 కేజీల పాపిష్టను, 2.1 గ్రాముల హష్ ఆయిల్‌ను, 300.6 గ్రాముల చరస్‌ను, 5.14 గ్రాముల కొకైన్‌ను, 25 ఎల్ఎస్‌డి బాస్టలను, 9.8 కిలో ఆల్ఫోజోలంను, 14 గ్రాముల ఎస్టోస్టిపిల్స్‌ను దహనం చేశారు. రూ.34 లక్షల గంజాయి, రూ.62 లక్షల విలువ చేసే రూ.96.95 పాపిష్ట, రూ.15 లక్షల విలువ చేసే చరస్, రూ.1.10 లక్షల కొకైన్, రూ.21 లక్షల విలువ చేసే ఎండింఎ డ్రగ్స్, రూ.62 వేల ఎల్ఎస్‌డిబ్లాస్ట్స్, రూ.70 వేల ఎస్టోస్టిపిల్స్ రూ.98 లక్షల ఆల్పోజోలంను దగ్గం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎన్‌డీపీఎస్‌లో పట్టుబడిన గంజాయిని డ్రగ్స్‌ను దగ్ధం చేశారు. మూడు పోలీస్ స్టేషన్ల సీఐలను, సిబ్బందిని, ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్‌రెడ్డి, హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ కేపబి శాస్త్రి, అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## మోమోస్ తినడంతో అస్వస్థత!

**మహిళ మృతి, మరో 100 మందికి అనారోగ్యం**

**హైదరాబాద్ (పంజగుట్ట), అక్టోబరు 28, ప్రభాతవార్త:** రోడ్డుపక్కన అమ్మకాలు సాగిస్తున్న మోమోస్ తిని విషపూరితమై ఓ మహిళ మృతి చెందగా మరో వందమంది వరకు అస్వస్థతకు గురై ఆసుపత్రి పాల య్యారు. బంజారాహిల్స్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన సంఘటన వివరాలి ఉన్నాయి. బంజారాహిల్స్ రోడ్డునంబర్ 10లోని సిం గాడికుంట బస్తీలో నివశించే రేష్మాబేగం గత శుక్రవారం బస్తీలో జరిగే సంతకు తన కుమార్తెతో కలసి వెళ్లి మోమోస్ కొనుగోలుచేసి ఇంటికి పార్శిల్ తెచ్చుకున్నారు. ఇంట్లో మరోకూతురు రిమ్లాతో కలసి మోమోస్ తిన్నారు. శనివారం అనారోగ్యానికి గురయ్యారు. ఆదివారం ఉదయం రేష్మాబేగం వాంతులు, విరోచనాల తోపాటు కడుపునొప్పితో తీవ్ర ఇబ్బందులు పడుతూ కుప్పకూలిపోయింది. బంధువులు వెంటనే నిమ్స్‌కు తరలించే సరికి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

ఆమె ఇద్దరు పిల్లలు కూడా భరించలేనంత కడుపునొప్పితో ఫస్ట్‌లాన్సర్‌లోని ఓ ఆసుపత్రిలో చేర్పించారు. తన తల్లి మోమోస్ తిని మృతి చెందిందని మృతురాలి కుమారుడు అబ్దుల్ రహమాన్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బంజారాహిల్స్ పోలీ సులు రంగంలోకి దిగి కలుషిత ఆహారపదార్థాలతో తయారుచేసి మో మోస్ విక్రయిస్తున్న ఆర్మాన్, రజిక్‌లపై కేసులు నమోదుచేసి అరెస్ట్ చేశారు. కలుషిత ఆహార పదార్థాలు విక్రయిస్తున్న తోపుడుబండ్లను సీజ్ చేయాలని బస్తీవాసులు బంజారాహిల్స్ పోలీసు స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు.


వారాంతపు సంతలో రోడ్ల పక్కన అమ్ముతున్న మోమోస్‌ను తిని బంజారాహిల్స్ రోడ్డునంబర్ 14లోని జహీరానగర్, నందినగర్, గౌరీ శంకర్‌నగర్ కాలనీ, సింగాడికుంట బస్తీ తదితర ప్రాంతాల్లోని ప్రజలు వంద మందికిపైగా వాంతులు, విరోచనాలతో ఆస్పత్రుల పాలయ్యారు. రోడ్డు పక్కన అమ్మేవారు తక్కువ ధరకు నాశిరకం సరుకులు తెచ్చి ఆహార పదా ర్థాలతో వాడుతుండడంతో సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

**ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫిలోసాఫికల్ రీసెర్చ్**
దర్శన్ భవన్, 36 తుగ్లకాబాద్ ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా
M.B. రోడ్, న్యూఢిల్లీ-110062
ICPR ఫెలోషిప్ 2024-25 కొరకు దరఖాస్తులు ఆహ్వానింపబడుతున్నాయి

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫిలాసాఫికల్ రీసెర్చ్ (ICPR) 2024-25 ఫెలోషిప్ బ్యాచ్ కొరకు ఫిలోసఫీ రంగం మరియు దాని అనుబంధ విద్యా విభాగాల నుండి పరిశోధన నిమగ్నత గల అర్హులైన స్కాలర్‌ల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఫెలోషిప్ వివరాలు, అర్హతా ప్రమాణాలు, సూచనలు, సిలబస్ మరియు దరఖాస్తు ఫారం కౌన్సిల్ వెబ్‌సైట్ www.icpr.inపై వీక్షించవచ్చును. ఆన్‌లైన్ ఫారం దాఖలుకు చివరి తేది: 20.11.2024 23.59 గం. మరియు సఫలంగా పూర్తిచేసిన దరఖాస్తు ఫారం ఒక కాపీని, విద్యా సంబంధిత డాక్యుమెంట్‌లతోసహా ICPR న్యూఢిల్లీకి 25.11.2024 నాటికి పంపవలెను. దరఖాస్తుదారులు జనరల్/OBC కేటగిరీ అయితే రూ.500/- ఆన్‌లైన్ ఫీజు దాఖలు చేయవలసి ఉంది. SC/ST/PwD కేటగిరీకి చెందిన అభ్యర్థులు రూ.200/- మాత్రమే ఫీజు చెల్లించవలసి ఉంటుంది. కౌన్సిల్‌కు, దానికి దరఖాస్తు పెట్టుకోకపోయినా ఫెలోషిప్ అవార్డ్‌కు పరిగణించే హక్కు రిజర్వ్ అయివున్నది.

CBC 21202/12/0003/2425

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL -I**
1st floor, Triveni Complex, Abids ,Hyderabad
**O.A. No. 218 of 2024**
**AXIS BANK LIMITED .** ............**Applicant**
**AND**
**MOHAMMADMAHDI KELIDARI** ...........**Defendant**
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
**To, MOHAMMADMAHDI KELIDARI S/o. MOHAMMAD HASSAN**
Age:34 Years, Occ: Pvt Service D.No. 2602 TOWER A, 26TH FLOOR, GOLF EDGE COLONY, GACHIBOWLI, K V RANGAREDDY - 500032. Mobile no: 7794074900
**Also at: MOHAMMADMAHDI KELIDARI** S/o. MOHAMMAD HASSAN Age: 34 Years, Occ: Pvt Service C/o. INTERGLOBE AVIATION LIMITED, RAJIV GANDHI INTERNATIONAL AIRPORT, POST SHIHAB ROAD, SHAMSHABAD, GOLLAPALLE, KHURD , HYDERBAD- 500409 Mobile no: 7794074900. ..........**Defendants**
Please take the summons in the above O.A.No.218 of 2024 filed by the Applicant for Recovery of money of **Rs. 33,85,827/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VARTHA" Telugu Daily, Hyderabad District Edition newspaper and posted the matter to 25-11-2024 . In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; .
- i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other t assets specified by the applicant under serial nu application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 25-11-2024 at 10.30 a.m at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this **18th October 2024**
( By order of the Court)
Debts Recovery Tribunal - II, Hyderabad.



# రేవంత్‌రెడ్డి మెదడు నిండా విషం తప్ప విజన్ లేదు

## 11 నెలల పాలన ప్రజాపాలన కాదు, ప్రజాపీడన

## రాష్ట్రంలో ఎక్కడ చూసినా ధర్నాలతో అట్టుడుకుతోంది

### తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన హరీశ్‌రావు



సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 28:** బడికి పోయే పిల్లల నుంచి మొదలుకుంటే పెన్షన్ తీసుకునే వృద్ధుల వరకు అందర్నీ రేవంత్‌రెడ్డి మోసం చేశారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. రేవంత్‌రెడ్డి మెదడు నిండా విషం తప్ప విజన్ లేదని హరీశ్‌రావు మరకలంటించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి ఉద్యోగులు, గులకు, ఇతర వర్గాలను అందర్నీ మోసం చేసి ఇవాళ ప్రతిపక్షంపై దాడులకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై నిలదీస్తే, బిఆర్ఎస్ పార్టీ మీద దాడులకు తెగబడుతున్నారని, రేవంత్‌రెడ్డి మెదడు నిండా విషం తప్ప విజన్ లేదని, విజన్ ఉన్నోళ్లు ఇలా చేయరు, రాష్ట్రాన్ని దివాళా తీయించావు, రాష్ట్ర ఆదాయం పడిపోయిందంటే నీకు పరిపాలన చేయడం చేతకాక, విజన్ లేక అవగాహన పెంచుకోక ఈ రాష్ట్రం పరువు తీస్తున్నావు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇవాళ ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ సర్కారును నిలదీస్తుంటే రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఏదో రకంగా బురద జల్లేందుకు, ప్రజల్లో ఆలోచనలు మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని, రుణమాఫీ మీద నిలదీస్తే విశ్వతంగా నా గురించి రేవంత్‌రెడ్డి మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెటిఆర్ మూసీ ప్రాజెక్టు విషయంలో అవినీతిని బట్టబయలు చేయడంతో దృష్టి మరల్చడానికి కుటుంబ సభ్యులను అడ్డం పెట్టుకుని దాడి చేసే ప్రయత్నం చేస్తున్నావ్, ఇది షేమ్, రాజకీయంగా కొట్లాడు. నేరుగా కొట్లాడు... ప్రజల పక్షాన ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పకుండా రేవంత్‌రెడ్డి దాడులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. మూసీ అభివృద్ధికి మేము వ్యతిరేకం కాదు, సుందరీకరణ పేరిట పేదల ఇండ్లు కూలగొట్టడానికి వ్యతిరేకం అని కెటిఆర్ స్పష్టం చేశారు. అవినీతికి వ్యతిరేకం అని చెప్పారు. పేదల హక్కుల కోసం కెటిఆర్ కొట్లాడిండు కాబట్టి ఆయన మీద బురద జల్లాలని ఆయన క్యారెక్టర్‌ను దెబ్బ తీయాలని కుట్ర చేస్తున్నావ్, కానీ ఆట్టర్ ఫ్లాప్ అయ్యావు, ప్రజలు నీ డ్రామాలు అర్థం చేసుకున్నారని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. ఇవాళ రాష్ట్రంలో ప్రతి వర్గం రోడ్డెక్కింది. పురుగులు లేని అన్నం కోసం గురుకుల విద్యార్థులు రోడ్డెక్కారు. స్కాలర్‌షిప్‌ల కోసం విద్యార్థులు, ఉద్యోగాల కోసం నిరుద్యోగులు, రైతుబంధు, రుణమాఫీ కోసం రైతులు, జీతాల కోసం అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని జీపీ సిబ్బంది, ఫార్మా కంపెనీని వ్యతిరేకిస్తూ నీ సొంత నియోజకవర్గం కొడంగల్ ప్రజలు, మా సమస్యలు పరిష్కరించాలని పోలీసులు, పెన్షన్ కోసం వృద్ధులు ఇలా అందరూ రోడ్డెక్కు తున్నారు. బడికిపోయే పిల్లల నుంచి పెన్షన్ తీసుకునే వృద్ధుల వరకు అందర్నీ రోడ్డెక్కించిన పరిస్థితి రేవంత్‌రెడ్డిది. పదేండ్లపాటు అన్ని వర్గాలకు కెసిఆర్ కడుపులో పెట్టుకుని కాపాడుకుంటే, నీ పది నెలల పాలనలో అందర్నీ రోడ్డెక్కించిన చరిత్ర నీదీ అని రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 11 నెలల రేవంత్‌రెడ్డి పాలన చూస్తే ప్రజా పాలన కాదు ప్రజా పీడనగా కనబడుతుంది. ప్రజా పాలన తొలగిపోయి కాంగ్రెస్‌పార్టీ వికృత రూపం బట్ట బయలైంది. ఏ వర్గానికి తామిచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయింది, సిఎం వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారని, రాష్ట్రంలో ఎక్కడా చూసినా ధర్నాలతో అట్టుడికి పోతోందన్నారు. ధర్నాలు చేసిన వారిని చర్చలకు పిలవొచ్చు కదా, ఎందుకు చర్చలు జరపడం లేదు? అని ప్రశ్నించారు.




# నకిలీ లాయర్లపై బార్‌కౌన్సిల్ వేటు

## ఢిల్లీలోనే 107 మంది తొలగింపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** దేశరాజధాని నగరంలో నకిలీ లాయర్లు పెరిగి పోతున్నారు. ఈక్రమంలోనే బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా దృష్టిసారించింది. గడచినైదేళ్లలో ఒక్క ఢిల్లీలోనే 107 మంది నకిలీ న్యాయవాదులను తొలగించింది. లాయర్ల సమగ్రత, వృత్తినైపుణ్యాన్ని కొనసాగించడానికి ఈడ్రైవ్‌చేపట్టినట్లు బార్ కౌన్సిల్‌ప్రకటించింది. 2019 నుంచి 2024 అక్టోబరు వరకూ ఢిల్లీలో 107 మంది నకిలీ లాయర్లను తొలగించినట్లు వెల్లడించింది. ఈ నిర్ణయాత్మక చర్యల ద్వారా నకిలీ న్యాయవాదులను చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా లేనివారిని తొలగించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు బార్‌కౌన్సిల్ తెలిపింది. ఈనెల 26న ఈ మేరకు ఒక నివేదికను కూడా విడుదలచేసింది. ప్రజల విశ్వాసాన్ని అనైతిక పద్ధతుల నుంచి న్యాయవ్యవస్థను రక్షించడానికి బార్ కౌన్సిల్ ప్రయత్నిస్తోందని బిసిఐ కార్యదర్శి శ్రీమంతోసేన్ తెలిపారు.

ఇందులోభాగంగా ఒక్క ఢిల్లీలనే 107 మంది నకిలీ న్యాయవాదుల పేర్లను రిజిస్టరు జాబితానుంచి తొలగించినట్లు చెప్పారు. 2019 నుంచి 2023 జూన్ 23వరకూ వేలమంది నకలీ న్యాయవాదులునమోదయినట్లు గుర్తించామని అన్నారు. సమగ్ర విచారణ తర్వాతనే వారిని తొలగిస్తున్నట్లు వివరించారు. మరోవైపు కొందరు వ్యక్తులు నకిలీ సర్టిఫికేట్‌లతో న్యాయవాదులుగా వ్యవహరిస్తున్నారని శ్రీమంతోసేన్ తెలిపారు. తప్పుడు పత్రాలు, వివరాలతోన ఆయామండలిలోపేర్లు నమోదుచేసుకున్నారని చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు ఏర్పాటయిన ఉన్నతస్థాయి కమిటీ క్రియాశీల పరిశీలన తర్వాత నకిలీ లాయర్లను తొలగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మరికొందరి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు వివరించారు.

# నవంబర్ 22 వరకు జెఇఇ మెయిన్స్-2025 దరఖాస్తులు

## జనవరి 22 నుంచి 31 వరకు మొదటి సెషన్ పరీక్షలు

### ఫిబ్రవరి 12న ఫలితాలు, షెడ్యూల్ ప్రకటించిన ఎన్‌టిఎ

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభావార్త:** దేశంలోని ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ, బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ) మెయిన్-2025 మొదటి విడత సెషన్‌కి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. నవంబర్ 22 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ప్రకటించింది. జేఈఈ మెయిన్-2025 మొదటి సెషన్ షెడ్యూల్‌ను ఎన్‌టీఏ విడుదల చేసింది.

సోమవారం నుంచే దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించింది. పరీక్షలను వచ్చే ఏడాది జనవరి 22 నుంచి 31 వరకు నిర్వహించనున్నారు. పరీక్షలను నిర్వహించే నగరాలను జనవరి మొదటి వారంలో ప్రకటించనున్నారు. పరీక్షలకి మూడు రోజుల ముందు నుంచి అభ్యర్థులు అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించనున్నట్టు తెలిపింది. ఫిబ్రవరి 12న ఫలితాలను ప్రకటించనున్నారు. జేఈఈ మెయిన్-2025 రెండో సెషన్‌ను ఏప్రిల్‌లో నిర్వహించనున్నారు. మొత్తం 13 భాషల్లో పరీక్షను నిర్వహించనున్నారు. ఇంగ్లీష్, హిందీ, అస్సామీ, బెంగాలీ, గుజరాతి, కన్నడ, మళయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తెలుగు, ఉర్దూ భాషల్లో పరీక్షలను నిర్వహించనున్నారు.



ఉద్యోగికి అవార్డును అందజేస్తున్న జిఎం అరుణ్‌కుమార్ జైన్

# 15 మంది రైల్వే సిబ్బందికి మ్యాన్ ఆఫ్ ది మంత్ భద్రతా అవార్డులు

## జిఎం అరుణ్‌కుమార్‌జైన్ అందజేత

**హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 28, ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వేలో వివిధ డివిజన్లలో పనిచేస్తూ విధి నిర్వాహణలో అప్రమత్తంగా ఉంటూ అంకిత భావంతో విధులు నిర్వహించిన 15 మంది ఉద్యోగులకు మ్యాన్ ఆఫ్ ది మంత్ భద్రతా అవార్డులను దక్షిణ మధ్యరైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ అందజేశారు. సికింద్రాబాద్ రైల్ నిలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీఎం అంకిత భావంతో పనిచేసిన ఉద్యోగులను అభినందించారు. అసురక్షిత పరిస్థితులను నివారించడానికి సకాలంలో చర్యలు చేపట్టినందుకు సికింద్రాబాద్ డివిజన్‌కు 3, విజవాడ డివిజన్‌కు 3, గుంతకల్ డివిజన్‌కు 4, నాందేడ్ డివిజన్‌కు 3, గుంటూరు డివిజన్‌కు 2 మ్యాన్ ఆఫ్ ద మంత్ అవార్డులను జీఎం అందజేశారు. ఇందులో లోకో పైలట్లు, స్టేషన్ మాస్టర్లు, టెక్నీసియన్లు, పాయింట్స్ మ్యాన్ తదితర వర్గాలకు చెందిన వారు ఉన్నారు. ఈ సందర్భంగా జీఎం అరుణ్‌కుమార్ జైన్ మాట్లాడుతూ భద్రత ప్రధాన లక్ష్యమన్నారు. అన్ని సమయాల్లో ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రైళ్ల రాకపోకలల్లో భద్రత ఉండేలా భద్రతా విధానాలను ఖచ్చితంగా పాటించాలని సిబ్బంది, అధికారులకు జీఎం సూచించారు. అదనపు జీఎం నీరబ్ అగర్వాల్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దీపావళికి అయోధ్యలో 28 లక్షల దీపాలు

## రంగురంగుల దీపాలతో అయోధ్యలో దీపోత్సవ్



**అయోధ్య, అక్టోబరు 28:** అయోధ్యలో దీపావళి రోజున ఎనిమిదవ దీపోత్సవ్ వేడుకను ఘనంగా నిర్వహించేందుకు ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వం నిర్ణయించింది. ఈసారి దీపావళికి 28 లక్షల దీపాలను వెలిగించాలని లక్ష్యం నిర్దేశించింది.

అయోధ్యలో కొత్తగా నిర్మించిన శ్రీరామ జన్మభూమి దేవాలయ స్థలంలోనే ఇందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈసారి దీపావళి వేడుకలకు దీపోత్సవ్‌లో 18 విభిన్నరకాల శకటాలను కూడా ఏర్పాటుచేస్తారు. విభిన్న సంస్కృతీ సాంప్రదాయాలుకూడా ఈ వేడుకలో పాలుపంచుకోనున్నాయి. రామ్‌కీ పైడిలోని 55 ఘాట్‌లవద్ద జైశ్రీరామ్ నానాదాలతో వెలుగుల పండుగలో వలంటీర్లు పాల్గొననున్నారు. బాలరాముడు కొలువైన అయోధ్య ఈ ఏడాది దీపోత్సవం సందర్భంగా డిజిటల్ సిటీగా కనిపించబోతోంది. వెలుగుల సంగమం ఆవిష్కృతం అవుతున్నది. ధరంపథ్‌నుంచి లతా మంగేష్కర్ చౌక్ వరకూ రంగురంగుల లైట్లు ఆకర్షణీయంగా కనువిందుచేయనున్నాయి.

ముఖ్యంగా లతా మంగేష్కర్‌చౌక్ వెలుగుజిలుగులతో అ త్యంత సుందరంగా కనిపించనున్నది. దీపో త్సవ్ వేడుకలకు నగరమంతా త్రేతాయుగంలా ముస్తాబయింది. త్రేతాయుగంలో రాముడు లంకను జయించి అయోధ్యకు వచ్చినపుడు పెద్ద ఎత్తున సంబరాలు జరిగాయి. ఇపుడు వాటిని గుర్తుచేసేలా అయోధ్యను రంగురంగుల దీపాలతో అలంకరించారు. లతా మంగేష్కర్‌చౌక్ నుంచి వివిధ కూడళ్లలో రామభక్తులకోసం డిజిటల్ డిస్‌ప్లే వ్యవస్థను ఏర్పాటుచేసారు.

రామభక్తులు దీపోత్సవ్‌ప్రదేశానికి వెళ్లలేకపోయినా డిజిటల్ తెరలపై దీపోత్సవాన్ని చూసి ఆస్వాదించవచ్చు. రామభక్తులు రాత్రిపూట యోధ్య వీధుల్లోకి వెళ్లే సమయంలో తమను తాము మైమరిచిపోయేలా దీపోత్సవాన్ని ఏర్పాట్లు సాగుతున్నాయి.

# 104 బిసి గురుకులాల్లో ఆర్‌ఒ ప్లాంట్లు

## కొత్తగా 8 సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీలు

## ఒకేషనల్ కోర్సుల సంఖ్య పెంపు

### మంత్రి పొన్నం ప్రభాకర్


**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 104 బీసీ గురుకుల్లో ఆర్‌వో ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్టు బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అలాగే బీసీ గురుకులాల్లో కొత్తగా 8 సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీలను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. సోమవారం బీసీ గురుకుల బోర్డు గవర్నర్స్ మీటింగ్ జరిగింది. సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గురుకుల విద్యా సంస్థల్లో విద్యార్థులకు మెరుగైన సదుపాయాల తోపాటు సమగ్ర వికాసం కోసం కృషి చేయాలని అధికారులను మంత్రి పొన్నం ఆదేశించారు. బీసీ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం కోసం ప్రస్తుతం ఉన్న రెండు సీవోఈలను కాస్త 10కి పెంచనున్నట్టు తెలిపారు. ఐఐటీ, ఎన్ఐటీ, నీట్‌లో శిక్షణను మరింత మందికి అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం విద్యార్థులకి ఇస్తున్న రెండు స్కూల్ డ్రెస్సులతోపాటు ఒక స్పోర్ట్స్ డ్రెస్, రెండు నైట్ డ్రెస్‌లను ఇవ్వాలని మీటింగ్‌లో నిర్ణయించినట్టు తెలిపారు. 90 ప్రాంతాల్లో ఉన్న 104 బీసీ గురు కులాల్లో నీటిశుద్ధి యంత్రాలు(ఆర్‌వో ప్లాంట్లు0 ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి గురుకులంలో సోలార్ హీటర్ హీటర్లు, సీసీ కెమె రాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థుల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని హైజైనిక్ కిచెన్‌తోపాటు స్కూల్ ఆవరణలో పరిశుభ్రత పాటించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గురుకుల విద్యా సంస్థల్లో 10వ తరగతి పాసైన వారికి నవోదయ మాదిరిగా నేరు ఇంటర్‌లోకి చేరేందుకు అనుమతించారు. డిగ్రీ కాలేజీల అధ్యా పకులకు సర్వీస్ రూల్స్ అమోదించుకోవాలని సూచించారు.

# జెన్వాడ ఫాం హౌజ్ వివాదం.. విచారణకు విజయ్ మద్దూరి గైర్హాజరు

## సోమవారం రావాలని రాజ్ పాకాల ఇంటికి నోటీసులు

### మూడు విల్లాల్లో జరిపిన సోదాల్లో 49 విదేశీ మద్యం బాటిళ్లు స్వాధీనం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయ వేడిని రాజేసిన జెన్వాడ ఫాంహౌజ్ వివాదంలో పోలీసులు దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఫాంహౌజ్‌లో జరిగిన పార్టీ మీద దాడులు చేసిన సమయంలో కొకైన్ పాజిటీవ్ వచ్చిన వ్యాపారవేత్త విజయ్ మద్దూరిని సోమవారం విచారణకు రావాలని జెన్వాడ పోలీసులు ఆదేశించగా, విజయ్ మద్దూరి విచారణకు దుమ్మా కొట్టాడు. మరోవైపు ఈ కేసులో కీలక నిందితుడిగా పోలీసులు పేర్కొంటున్న మాజీ మంత్రి కెటిఆర్ బావమరిది రాజ్ పాకాల పోలీసులకు అందుబాటులో లేకుండా పోయాడు. సోమవారం ఉదయం 11 గంటలకుఉ రాజ్ పాకాలను విచారణకు హాజరుకావాలని సూచిస్తూ జెన్వాడ పోలీసులు రాయదుర్గంలోని రాజ్ పాకాల ఇంటికి నోటీసులు సోమవారం తెల్లవారు జామున అంటించి వెళ్లారు. ఆదివారం అర్ధరాత్రి దాటే వరకు రాయదుర్గం దివ్యశ్రీ ఒరియన్ విల్లాస్‌లో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంటు తనిఖీలు కొనసాగగా, మొత్తం మూడు విల్లాల్లో సాగిన తనిఖీల్లో 49 విదేశీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా నోటీసుల నేపథ్యంలో రాజ్ పాకాల హైకోర్టును ఆశ్రయించి లంచ్ మోషన్ పిటీషన్ దాఖలు చేశారు. మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ బావమరుదులు రాజ్ పాకాలకు చెందిన జెన్వాడ ఫాంహౌజ్ మీద శనివారం అర్ధరాత్రి దాడులు చేసిన సైబరాబాద్ ఎస్ఓటీ, ఎక్సైజ్ అధికారులు అనుమతి లేకుండా పార్టీ నిర్వహించడంతోపాటు విదేశీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పాల్గొన్న వారికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా, వ్యాపారవేత్త విజయ్ మద్దూరికి కొకైన్ పాజిటివ్ వచ్చింది. దీంతో విజయ్ మద్దూరి, ఫాంహౌజ్ యజమాని, పార్టీ నిర్వహించిన రాజ్ పాకాల మీద పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. రాయదుర్గంలోని దివ్యశ్రీ ఒరియన్ విల్లాల్లో గల రాజ్ పాకాల ఇంటిని సోదా చేసేందుకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు రావడం ఒక్కసారిగా ఉద్రిక్తతకు దారితీసింది. ఆదివారం మధ్యాహ్నం రియన్ విల్లాస్‌కు భారీగా చేరుకున్న బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పోలీసుల సోదాలను అడ్డుకున్నారు. దీంతో బిఆర్ఎస్‌కు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, నాయకులను అరెస్టు చేసిన పోలీసులు రాయదుర్గంలోని ఒరియన్ విల్లాలోని రాజ్ పాకాల నివాసం, సోద రుడు శైలేంద్ర పాకాల నివాసం, వీరి సన్నిహితుడి నివాసాన్ని అర్ధరాత్రి వరకు తనిఖీ చేశారు. ఎక్సైజ్ జాయింట్ కమీషనర్ ఖురేషీ ఆధ్వర్యంలో కానసాగిన ఈ సోదాల్లో 49 విదేశీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. జెన్వాడ ఫాంహౌజ్ దాడుల నుంచి పోలీసులకు అందుబాటులో లేకుండా పోయిన మాజీమంత్రి కెటిఆర్ బావమరిది రాజ్‌పాకాల కోసం పోలీసులు ఎంతగా ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దీంతో సోమవారం ఉదయం రాయదుర్గంలోని దివ్యశ్రీ ఒరియన్ విల్లాస్‌కు వచ్చిన జెన్వాడ పోలీసులు రాజ్ పాకాల ఇళ్ల విల్లా నెంబర్ 40కి నోటీసులు అంటించి వెళ్లారు. కేసు విచారణ నిమిత్తం ఉదయం 11 గంటలకు మోకిలా పోలీస్‌స్టేషన్‌లో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.



రాజ్ పాకాల ఇంటికి జెన్వాడ పోలీసులు అంటించిన నోటీసు

# కులగణన కోసం రాహుల్‌గాంధీతో బహిరంగసభ

## రేపు గాంధీభవన్‌లో సన్నాహక సమావేశం

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభావార్త:** కులగణపై 30న గాంధీభవన్‌లో కీలకమైన సమావేశం ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామి మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన తర్వలో చేపట్టనున్న నేపథ్యంలో రాహుల్‌గాంధీతో సభను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అన్ని కుల సంఘాలనేతలు, మేధావులు, ఉద్యమకారులతో నిర్వహించే సభకు రాహుల్ గాంధీని ముఖ్య అతిథిగా రావాలని టిపిసిసి ఆహ్వానించింది. మహారాష్ట్రా,జార్ఖండ్ ఎన్నికల నేపథ్యంలో వీలు చూసుకొని రాహుల్‌గాంధీ రావడానికి సుముఖత చూపడంతో 30వ తేదిలో కుల గణన సన్నాహక సమావేశం ఏర్పాటు చేయబోతున్నారు.టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది .కులగణనసమవేశంలో మంత్రులు, విప్‌లు, డిసిసి అధ్యక్షులు పాల్గొంటారు నవంవర్ 4 నుంచి 19వరకు కులగణన సర్వే నిర్వహించాలని నవంబర్ 30వ తేదిలోగా సర్వేపూర్తిచేయాలని ప్రభుత్వం నిర్ణంయించింది.

# ఆర్థిక సమస్యలతో బిటెక్ విద్యార్థి ఆత్మహత్య



గణేశ్ (ఫైల్)

**ఘట్‌కేసర్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** ఆన్‌లైన్ బెట్టింగులతో డబ్బులు పోగొట్టుకొని ఓ బిటెక్ విద్యార్థి పురుగులమందు తాగి ఆత్మహత్య యత్నం చేసి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ సీఐ పరశురాం తెలిపిన వివరాల ప్రకారం..వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కడారిగూడెంకు చెందిన స్వర్గీయ బత్తిని దేవేందర్ కుమారుడు గణేశ్ (22) నాగారం మున్సిపల్ రాంపల్లిలో తన మిత్రునితో కలిసి గది అద్దెకు తీసుకొని ఉంటూ ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ 3వ సంవత్సరం చదువుతున్నాడు. దసరా పండుగకు తన సొంత గ్రామం వెళ్లి ఈనెల 23న తిరిగి రూమ్‌కు వచ్చి రాత్రి 9 గంటలకు పురుగుల మందు తాగడంతో చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గణేశ్ తల్లికి అతని మిత్రుడు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో ఆమె వెంటనే చేరుకుంది. గణేశ్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సోమవారం తెల్లవారుజామున 4:05 గంటలకు మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గణేశ్ తల్లి బత్తిని సంధ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆత్మహత్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తెలిపారు.

# ముగ్గురు ఐఎఫ్ఎస్ అధికారుల బదలీ

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీలలో భాగంగా ముగ్గరు ఐఎఫ్ఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా జోగులాంబ సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్‌గా ఉన్న ఎన్.క్షితిజను షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ మేనేజింగ్ డైరెక్టర్‌గా, అటవీ శాఖలో డిప్యూటి కన్జర్వేటర్‌గా ఉన్న వివిఎల్ సుభద్రా దేవిని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖల అడిషనల్ కమిషనర్‌గా బదలీ చేశారు. అటాగే, అటవీ శాఖ అసిస్టెంట్ కన్జర్వేటర్ జి.గ్యానేశ్వర్‌ను వికారాబాద్ జిల్లా అటవీ శాఖాధికారిగా బదిలీ చేశారు.

# సన్నాలు గుర్తించేందుకు 10 వేల కాలిపర్స్

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** ఈ వానాకాలం మార్కెటింగ్ సీజన్ నుండి సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే ఈ సన్నాలను గుర్తించేందుకు ప్రత్యేక పరికరాలను కొనుగోలు చేస్తోంది. సన్న రకాల ధాన్యం పొడవు, వెడల్పు కొలతలను లెక్కించేందుకు గాను కాలిపర్స్ పరికరాలను వినియోగించనుంది.

అందుకు అవసరమైన కాలిపర్స్ పరికరాలను అధికారులు కొనుగోలు చేసి అందుబాటులోకి తెస్తున్నారు. ఈ వానాకాలం మార్కెటింగ్ సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 7,100 వరకూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ లెక్కన రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10 వేల వరకూ కాలిపర్స్ పరికాలు అవసరం అవుతాయని అంచనా. ఈ పరికరాలతో సన్న రకం ధాన్యం కొలతను లెక్కించి తద్వారా కొనుగోలు కేంద్రాల్లో వాటిని గుర్తించనున్నారు. ఈ కొలతల అనంతరం నిబంధనల మేరకు ఉన్న ధాన్యానికి మాత్రమే సన్న రకంగా గుర్తించి వాటికే బోనస్ ఇవ్వనున్నట్లు అధికవర్గాలు వెల్లడించాయి.

# మొదటి రోజు బిసి కమిషన్ విచారణకు 90 వినతులు

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ముగిసిన బహిరంగ విచారణ

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలంగాణ బీసీ కమిషన్ బహిరంగ విచారణ సోమవారం నుంచి ప్రారంభమైంది. మొదటి రోజు బహిరంగ విచారణలో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించారు. సుమారు 500 మంది బహిరంగ విచారణలో పాల్గొన్నారు. వివిధ కుల సంఘాలు, రాజకీయ నాయకులు తమ దరఖాస్తులను బీసీ కమిషన్‌కి సమర్పించారు. ఆదిలాబాద్ జిల్లా నుంచి 63, ఆసిఫాబాద్ జిల్లా నుంచి 6, నిర్మల్ జిల్లా నుంచి 14, మంచిర్యాల జిల్లా నుంచి 7 మొత్తంగా 90కి పైగా వినతులు, సలహాలు, సూచనలు అఫిడవిట్ రూపంలో కమిషన్‌కి సమర్పించారు. ఎక్కువ వినతులు జిల్లా జడ్పీ ఛైర్మన్ పదవిని గిరిజనులకు కేటాయించాలని వచ్చాయి. బీసీలకి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. బహిరంగ విచారణ అనంతరం బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ మీడియాతో మాట్లాడుతూ ఇంకా తమ తమ వినతులను సమర్పించాలనుకునే వారు నేరుగా కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో ఇవ్వొచ్చని సూచించారు. బహిరంగ విచారణలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి పాల్గొన్నారు.

# పేదల కోసం పని చేయాలని మదర్ థెరెసా ఆహ్వానించారు

## వయనాడ్ ఎన్నికల ప్రచారంలో ప్రియాంక



**తిరువనంతపురం, అక్టోబరు 28:** కేరళలోని వయనాడ్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ప్రజలను ద్దేశించి ప్రసంగిస్తూ మానవతా మూర్తి మదర్ థెరెసాతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. మా నాన్న రాజీవ్ గాంధీ హత్య జరిగిన కొద్ది రోజులకు మదర్ థెరెసా మమ్మల్ని పలకరించడానికి ఇంటికి వచ్చారు. అప్పుడు నాకు 19 ఏళ్లు. ఆమె వచ్చిన సమయంలో జ్వరంతో బాధపడుతున్నాను. అమ్మను పలకరించిన అనంతరం థెరిసా నా దగ్గరకి వచ్చి తలపై చేయి పెట్టి ఆశీర్వదించారు. నిరుపేదల కోసం పని చేయాలని నన్ను ఆహ్వానించారు. దాదాపు 6 సంవత్సరాల తరువాత నేను వారి సంస్థతో కలిసి పనిచేయడానికి వెళ్లాను. అక్కడ ఉన్న సోదరీమణులతో కలిసి బాత్రూంలు శుభ్రం చేయడం, వంట చేయడం వంటి పనులు చేశాను. అప్పుడే కష్టాల్లో ఉన్న వారికి సమాజం ఎలా చేయూత నందిస్తుందో తెలుసుకున్నాను. వారు పడే బాధలను కళ్లారా చూశాను. అదేవిధంగా వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో మీరు ఒకరికొకరు ఏ విధంగా సహాయపడ్డారో చూశాను. కష్టాల్లో ఉన్న తోటి వారికి సహాయం చేయాలనే మదర్ థెరిసా మాటలను మీరు రుజువు చేశారు అని ఆమె పేర్కొన్నారు.

వయనాడ్ ప్రజల ప్రేమకు ఎప్పటికీ కృతజన'తతో ఉంటానని ప్రియాంక గాంధీ అన్నారు. తాను నామినేషన్ వేయడానికి వచ్చినప్పుడు ఓ ఆర్మీ అధికారి తల్లి తనపై చూపిన అభిమానాన్ని ఎప్పటికి మరచిపోలేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే పేదల సమస్యల గురించి ఆలోచిస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వ్యాపారవేత్తలైన తన స్నేహితులకు అనుకూలంగా పాలసీలు రూపొందిస్తున్నారని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్‌గాంధీ, సిపిఐ నాయకురాలు అన్నీరాజాపై 3.6 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

అదే సమయంలో ఆయన రాయబరేలి నుంచి కూడా గెలుపొందారు. చివరకు వయనాడ్‌కు రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఉప ఎన్నికలో ప్రియాంకగాంధీ కాంగ్రెస్ తరఫున పోటీకి దిగారు. కేరళలో పాలక్కాడ్, చెలక్కర అసెంబ్లీ స్థానాలతో పాటు వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల నవంబర్ 13న జరగనుంది. నవంబర్ 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

